ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06.05.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మో ది అధ్యక్షతన నిన్న CBI డైరెక్టర్ నియామక కమిటీ సమావేశం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగింది.

2. పౌర రక్షణ సంసిద్ధతను సమీక్షించడానికి రేపు మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది.

3. కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో 6 వేల 100 కోట్ల రూపాయల విలువైన బహుళ హైవే ప్రాజెక్టుల కు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

4. నిన్న రాత్రి హైదరాబాద్‌లో భారీ వర్షం కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు , సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగాల్సిన IPL క్రికెట్ మ్యాచ్ రద్దైంది.

**MORN.CBI- MEETING**

ప్రధానమంత్రి నరేంద్ర మో ది అధ్యక్షతన నిన్న CBI డైరెక్టర్ నియామక కమిటీ సమావేశం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా , లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ప్రస్తుత CBI డైరెక్టర్ ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ఈనెల 25న

ముగియనున్న నేపథ్యంలో తదుపరి డైరెక్టర్ నియామకం కోసం ఈ సమావేశం జరిగిం ది. ప్రధానమంత్రి నేతృత్వంలో, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు , భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల నియామక కమిటీ సిఫార్సు మేరకు కేంద్ర ప్రభుత్వం CBI డైరెక్టర్ నియామకాన్ని చేపడుతుంది.

NSD

## HOME- CIVIL DEFENCE

పౌర రక్షణ సంసిద్ధతను సమీక్షించడానికి రేపు మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అ న్ని రాష్ట్రాలను కోరింది. వైమానిక దాడి హెచ్చరిక సైరన్‌లను అమలు చేయడం, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి పౌర రక్షణ అంశాలపై పౌరులు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఈ చర్యలలో ఉన్నాయని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. క్రాష్ బ్లాక్‌అవుట్ చర్యలను అందించడం , కీలకమైన తరలింపు ప్రణాళిక , రిహార్సల్ నవీకరణ కూడా ఈ చర్యలలో ఉన్నాయని హోం శాఖ వర్గాలు తెలిపాయి.

NSD

## RAJNATH-MIGM

భారత నావికాదళం , రక్షణ పరిశోధన , అభివృద్ధి సంస్థ దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసిన బహుళ ప్రయోజన నీటి అడుగు మందుపాతర మల్టీ-ఇన్ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ పోరాట కాల్పుల పరీక్షా ప్రయోగం విజయవంతం అయింది . ఈ విజయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ... DRDO, భారత నావికాదళం, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఈ వ్యవస్థ భారత నావికాదళం సముద్రగర్భ యుద్ధ సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందని ఆయన అన్నారు. DRDO ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ, ఈ పరీక్షా ప్రయోగం విజయంవతం కావడంతో, ఈ వ్యవస్థ ఇప్పుడు భారత నావికాదళంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉందని అన్నారు.

NSD

**MORN.GADKARI-TELANGANA**

కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో 6 వేల 100 కోట్ల రూపాయల విలువైన బహుళ హైవే ప్రాజెక్టుల కు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం గడ్కరీ బహిరంగ సభలో మాట్లాడుతూ ... రాబోయే సంవత్సరాల్లో రాష్ట్రానికి బలమైన రహదారి వ్యవస్థను అందిస్తామని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేను మూడు నెలల్లో 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆరు లేన్లుగా మార్చనున్నట్లు ఆయన ప్రకటించారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణ నదిపై గాజు వంతెన నిర్మాణాన్ని చేపడతామని కూడా ఆయన ప్రకటించారు. దేశ పురోగతిలో తెలంగాణ, హైదరాబాద్ లు కీలక పాత్ర పోషిస్తాయని చెబుతూ... రాబోయే 2-3 సంవత్సరాలలో తెలంగాణలో రెండు లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపడతామని గడ్కరీ హామీ ఇచ్చారు.

NSD

**SC-WAQF ACT**

2025 వక్ఫ్ సవరణ చట్టానికి రాజ్యాంగ చెల్లుబాటు అంశంపై దాఖలైన పిటీషన్ పై విచారణను సుప్రీంకోర్టు ఈనెల 15 కు వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కె.వి.విశ్వనాథన్ తో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్ పై విచారణ జరుపుతూ, ఈ పిటీషన్ విచారణలో దాఖలైన కౌంటర్ అఫిడవిట్ ను తాము క్షుణ్ణంగా పరిశీలించలేదని అన్నారు. ఈ అంశాన్ని తాము రానున్న తదుపరి ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ ధర్మాసనానికి సమర్పిస్తామన్నారు.

NSD

BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## MORN. UN CHIEF- INDO-PAK TENSION

పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ తీవ్రంగా ఖండించారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని, దోషులను చట్టబద్ధంగా శిక్షించాలని ఆయన అన్నారు. భారతదేశం , పాకిస్తాన్ ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను పరిష్కరించడానికి భద్రతా మండలి సమావేశానికి ముందు న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

NSD

## PAKISTAN-GLOBAL AIRLINES

ఎయిర్ ఫ్రాన్స్, లుఫ్తాన్సాతో సహా ప్రముఖ ప్రపంచ విమానయాన సంస్థలు తమ విమానాల భద్రత కోసం పాకిస్తాన్ గగనతలంపై రాక పోకలను ఆపి వేశాయి. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు తమ విమానాలు పాకిస్తాన్ గగనతలం లోకి వెళ్లవని జర్మన్ విమానయాన సంస్థ లుఫ్తాన్సా ఒక ప్రకటనలో తెలిపింది. పొంచి ఉన్న ముప్పును నివారించడానికి అంతర్జాతీయ విమానయాన సంస్థలు పాకిస్తాన్ గగనతంలో ముప్పును తప్పించుడానికి ఇతర మార్గాలను ఎంచుకుంటున్నాయని విమాన ట్రాకింగ్ డేటా కూడా సూచిస్తోంది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ , స్విస్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ , ఎమిరేట్స్ నడుపుతున్న విమానాలు పాకిస్తాన్ గగనతలం నుండి తప్పుకుంటున్నాయని , తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి సుదీర్ఘ మార్గాలను ఎంచుకుంటున్నాయని కూడా డేటా తెలిపింది.

NSD

## MISS WORLD

హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహించేందుకు నగరం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. వంద దేశాల నుంచి వచ్చే అందాల భామలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఆహ్వానం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ ప్రతినిధులకు తెలంగాణ

సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం విమానాశ్రయంలో ప్రత్యేక లాంజీలు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు.

MSL

## IMD-WEATHER

గుజరాత్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, సౌరాష్ట్ర, కచ్, తమిళనాడు, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్, పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. ఢిల్లీ , మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, విదర్భ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో వచ్చే 2 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు , ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని , తూర్పు మధ్యప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు వడగళ్ల వానలు పడతాయని IMD తెలిపింది. రాబోయే 2 రోజుల్లో రాజస్థాన్‌లో దుమ్ము , ధూళి తుఫాను సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

## BIHAR KHELO INDIA

బీహార్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా , యువజన క్రీడల లో, కర్ణాటక ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం తొమ్మిది పతకాలతో పతకాల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. ఇందులో నాలుగు స్వర్ణాలు , ఐదు రజతాలు ఉన్నాయి. రెండు స్వర్ణాల తో సహా ఆరు పతకాలతో ఢిల్లీ రెండవ స్థానంలో ఉం డగా, రెండు స్వర్ణాల తో సహా మూడు పతకాలతో రాజస్థాన్ మూడవ స్థానంలో ఉంది. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో ఈరోజు మూడవ రోజు హాకీ, టేబుల్ టెన్నిస్, సైక్లింగ్, రగ్బీ పోటీలు ప్రారంభమవుతాయి. అలాగే సెపక్ తక్రా, జూడో, స్విమ్మింగ్, షూటింగ్ వంటి వివిధ విభాగాలలో పతకాల కోసం క్రీడాకారులు పోటీ పడతారు.

NSD

## IPL

నిన్న రాత్రి హైదరాబాద్‌లో ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో భారీ వర్షం కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్

జట్టు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగాల్సిన IPL క్రికెట్ మ్యాచ్ రద్దైంది. రెండు జట్లకు ఒక పాయింట్ లభించింది. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అధికారికంగా ప్లేఆఫ్ పోటీ నుండి నిష్క్రమించింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఐదవ స్థానంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 133 పరుగులు చేసింది . హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ మూడు వికెట్లు పడగొట్టా రు. అయితే, రెండవ ఇన్నింగ్స్ ప్రారంభానికి ముందే భారీ వర్షం కురిసింది. కాగా, ఈరోజు ముంబై లోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**MK MP-I 06.05.2025**

**MORN.CBI- MEETING**

Prime Minister Narendra Modi chaired a meeting of the Committee for the appointment of the CBI Director.The meeting was held at at the Prime Minister's Office in New Delhi yesterday. It was attended by Chief Justice of India, Justice Sanjiv Khanna and Leader of the Oppostion in the Lok Sabha, Rahul Gandhi. During the meeting, the discussion took place about the appointment of the next CBI Director.The meeting comes ahead of the end of the two-year term of incumbent CBI Director Praveen Sood on 25th of this month. The appointment of the CBI Director is done by the Central Government on the recommendation of a three-member appointment committee, which is headed by the Prime Minister and comprises the Leader of Opposition in Lok Sabha and the Chief Justice of India.

<><> Bhupendra / Anand/cb/0420HRS

**KAH EP-I 05-05-2025**

**HOME- CIVIL DEFENCE**

The Union Home Ministry has asked several states to conduct mock

drills on Wednesday to evaluate civil defence preparedness. Sources in the Ministry said that the measures to be undertaken include operationalization of Air Raid Warning Sirens and training of civilians and students on the civil defence aspects to protect themselves in the event of a hostile attack. Sources added that the measures also include the provision of crash blackout measures, provision for early camouflaging of vital installations and update of the evacuation plan and its rehearsal. A mock drill is a kind of a practice operation designed to prepare individuals for potential emergencies or critical situations.

<><><> Bhupendra / Anand 2009

**KAH EP-I 05.05.2025**

**RAJNATH-MIGM**

Indian Navy and Defence Research and Development Organisation have successfully undertaken combat firing of the indigenously designed and developed Multi-Influence Ground Mine (MIGM). Defence Minister Rajnath Singh has complimented DRDO, Indian Navy and the Industry on this achievement. He said that the system would further enhance undersea warfare capabilities of the Indian Navy. MIGM system is an advanced underwater naval mine and it is designed to enhance the Indian Navy's capabilities against modern stealth ships and submarines. Multi Influence Ground Mine is equipped with multiple sensors for recording of influences like acoustic, magnetic, pressure generated by marine vessels. It has a built-in electronics system that comprises data acquisition electronics with ARM processors along with peripheral devices for processing the data and to generate commands to initiate the desired course of actions. DRDO Chairman Dr Samir V Kamat said, with this validation trial, the system is now ready for induction into the Indian Navy.

**<><><> Bhupendra/2025**

**MK MP-I 06.05.2025**

**MORN.GADKARI-TELANGANA**

Union Road Transport and Highways Minister Nitin Gadkari dedicated to the nation and laid foundation stone to multiple highway projects in Telangana worth 6100 crore rupees. Speaking at the Public meeting held at Amberpet in Hyderabad last evening, Mr Gadkari assured robust road

network for the state in the coming years. He announced six laning of the Hyderabad-Vijayawada Highway to be taken up in three months at a cost of 10 thousand crore rupees. He also announced construction of a glass bridge across river Krishna between Telangana and Andhra Pradesh.

Stating that Telangana and Hyderabad play key role in the progress of the country, the Minister assured that two lakh crore worth projects will be taken up in Telangana in next 2-3 years.

**<><>M S Lakshmi, Hyderabad/cb/0444HRS**

**MK MP-II 06.05.2025**

**MORN. UN CHIEF- INDO-PAK TENSION**

UN Secretary-General António Guterres has strongly condemned the Pahalgam terror attack and extended condolences to the families of the victims. He said that targeting civilians is unacceptable and those responsible must be brought to justice through credible lawful means. He told this to journalists at the UN Headquarters in New York, ahead of a closed-door Security Council meeting to address rising tensions between India and Pakistan. He noted that relations between the two South Asian neighbors were at their 'highest in years.' Mr.Guterres assured that the United Nations is ready to support any initiative that fosters de-escalation, diplomacy, and a renewed commitment to peace.

**<><><>BAIG/UN/NET/cb/0643HRS**

**KAH EP-II 05.05.2025**

**PAKISTAN-GLOBAL AIRLINES**

Leading global airlines including Air France and Lufthansa, have stopped flying over Pakistani airspace to ensure the safety of their flights. German airline Lufthansa, in a statement, said that its aircraft are avoiding Pakistani airspace until further notice. Flight tracking data also indicates that international airlines have started avoiding Pakistani airspace and are taking more circuitous routes to avoid potential danger. The data showed that flights operated by British Airways, Swiss International Air Lines, and Emirates have been turning away from Pakistani airspace, opting for longer routes to reach their destinations.

**<><><>IANS/GK/2108 HRS**

**KAH EP-I 05-05-2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Gujarat, Andhra Pradesh, Arunachal Pradesh, Assam, Meghalaya, Saurashtra, Kutch, Tamil Nadu, Puducherry, Uttarakhand, and West Rajasthan tomorrow. Parts of Delhi, Maharashtra, Odisha, Punjab, Tamil Nadu, Puducherry, Telangana, Vidarbha, West Bengal, and Sikkim are expected to witness thunderstorms and gusty winds during the next 2-3 days. IMD further predicted hailstorms over East Madhya Pradesh, Madhya Maharashtra, and Uttarakhand tomorrow. According to the met department, Rajasthan is expected to experience a dust storm in the coming 2 days.

**<><><>PRIYA/2042HRS**

**MK :: AARTI MP-II 06.05.2025**

**BIHAR KHELO INDIA**

In the Khelo India, Youth Games in Bihar, Karnataka has maintained supremacy and currently holds first place in the medal tally with nine medals. It includes four gold and five silver. Delhi holds the second position with six medals, including two gold, and Rajasthan is in third place with three medals, including two gold. Today is the third day of the Khelo India Youth Games. Competitions in hockey, table tennis, cycling, and rugby will also commence today. Among today's major sporting events, medals will be decided in various categories of Sepak Takraw, Judo, swimming, and shooting.

**<><>DHARMENDRA/PATNA/MAIL/0544 HRS**

**BAIG::SUSHMA MP-II 06.05.2025**

**MORN. IPL**

The IPL cricket match between Delhi Capitals and Sunrisers Hyderabad was abandoned due to heavy rain at the innings break in Hyderabad last night. Both teams received one point, but Sunrisers Hyderabad was officially knocked out of playoff contention, while Delhi Capitals stayed fifth. Earlier put into bat first, Delhi Capitals scored 133 for seven in 20 overs, with Hyderabad's captain Pat Cummins taking three wickets. However, heavy rain arrived before the start of the second

innings.

Today, hosts Mumbai Indians will face Gujarat Titans at Wankhede Stadium at 7:30 PM Indian Time.

**<><><>BAIG/NET/0323 HRS**